సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ, పక్కన ఎస్పీ కిరణ్‌ఖరే

దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలి

అధికారులు అప్రమత్తంగా ఉండాలి ■ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూన్ 18: దోమలు వ్యాప్తి చెందకుండా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో ఫాగింగ్ చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వర్షాలు, వరదలు, సీజనల్ వ్యాధుల నివారణపై ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వరదలతో నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు నలు వైపులా వాగులు, ఒక వైపు గోదావరి ఉందని, ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతంగా వరదలు సంభవిస్తాయన్నారు. మూడేళ్లుగా జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాల నివేదికను తయారు చేయాలని, చెరువుల పటిష్టతపై 15 రోజుల్లోగా నివేదికలు అందించాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు వాగులు దాటకుండా నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానలో సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, వంగిన విద్యుత్ స్తంభాలు, పడిపోయే దశలో ఉన్న చెట్లను గుర్తించి తొలగించాలని ఆదేశించారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. పశువులకు సోకే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

స్పీడ్ బోట్, 10 మంది శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాం..

గత సంవత్సరం భూపాలపల్లి జిల్లాలో కేవలం మూడు గంటల్లో ఎక్కువ వర్షాపాతం నమోదై వరదలు సంభవించాయని, వరదల్లో అన్ని శాఖల అధికారులు చాలా కీలకంగా పనిచేశారని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా ఒక స్పీడ్ బోట్‌ను 10 మంది శిక్షణ పొందిన సిబ్బందిని నియమించామని, అత్యవసర సమయంలో వారి సేవలను వినియోగించుకోనున్నట్లు చెప్పారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ శాఖ సహకరిస్తుందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వివిధ శాఖల విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అనంతరం సోలార్ విద్యుత్ ప్లాంటును పరిశీలించారు. మొదటి విడుతగా 100 కిలోవాట్స్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తున్నామని, ఒక్క రోజు దాదాపు 429 యూనిట్ల విద్యుత్ వినియోగం అయిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని, విడుతల వారీగా అన్ని శాఖలకు సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో మహేశ్‌బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ రాహుల్ శర్మకు పుష్పగుచ్ఛం ఇస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ, టీఎన్జీవోస్ నాయకులు

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్‌శర్మను ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా టీఎన్జీవోస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఉద్యోగులు సమష్టిగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి, రాష్ట్ర సెక్రటరీలు షఫీ అహ్మద్, జ్ఞానేశ్వర్, జిల్లా కార్యదర్శి రామారావు, అసోసియేట్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అలివేలు, వంశీకృష్ణ, వేణు, సాగర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

CHANGE OF NAME
★I, **NIMMANI SANTHOSH** (New name), H.No. 19-10-207, Shambunipet, Rangashaipet, Warangal dist.-506002, T.S., **NIMMANI SANTOSH** (Old Name), hence forth be charged as **NIMMANI SANTHOSH** for all purpose.
NTW-00

EDUCATION
★ రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

లీజు / కిరాయి
★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర || 9502879612.
KMM_11687

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

గుడుంబా స్వాధీనం

కాటారం, జూన్ 18 : మండలంలోని గట్లకుంట, దామెరకుంట, గంగారం గ్రామాల శివారులోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు చేపట్టారు. కాటారం ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నాగేశ్వర్‌రావు, డీటీఎఫ్ సీఐ రాజసమ్మయ్య నేతృత్వంలో దాడులు చేశారు. డ్రమ్ముల్లో పులియబెట్టిన 900 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. 23 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులపై కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేందర్‌రెడ్డి తెలిపారు. వీరిలో బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన మహిళపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య, సీఐ రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వంగపెల్లి బర్త్‌డే

కృష్ణకాలనీ, జూన్ 18 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగపెల్లి శ్రీనివాస్ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేశ్ మాదిగ జిల్లా కమిటీ సభ్యులతో కలిసి అంబేద్కర్‌లో కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు శీలపాక హరీశ్, నరేశ్, వైకుంఠం, డేవిడ్, శంకర్, రాజ్‌కుమార్, రాకేశ్, శివ, సమ్మయ్య పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు

ములుగురూరల్, జూన్18 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలోని జంగాలపల్లి జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి బాణాల సంజీవరెడ్డి బైక్‌పై ములుగు వస్తుండగా ట్రాలీ ఆటో ఢీకొట్టింది. గాయపడిన సంజీవరెడ్డిని ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ములుగు కలెక్టర్ దివాకర

గోవిందరావుపేట/ ఏటూరునాగారం, జూన్ 18 : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారి మంగళవారం గోవిందరావుపేట మండలం ప్రాజెక్టు నగర్, ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామాలను సందర్శించారు. గత సంవత్సరం వచ్చిన భారీ వర్షాలతో ప్రాజెక్టునగర్ గ్రామం నీటిలో మునిగి ముగ్గురు వరదల్లో కొట్టుకుపోయి మృతి చెందడంతో ఆయన ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాన్ని సందర్శించారు. వరద సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు ఉధృతంగా ప్రవహించి గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో అధికారుల సలహాలను పాటించి ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని సూచించారు. జంపన్నవాగు పరీవాహక ప్రాంతాల్లో ఉండే గ్రామాల ప్రజలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాలకు ముందస్తుగా తరలిరావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నగర్ గ్రామస్తులు తమకు నూతన గృహాలను నిర్మించి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అలాగే కొండాయి మాజీ సర్పంచ్ కాకా వెంకటేశ్వర్లుతో పాటు గ్రామస్తులను గత ఏడాది గ్రామంలోకి వరద ఏ వైపు నుంచి వచ్చింది, ప్రవాహ ఉధృతి ఏమేరకు ఉందో అడిగి తెలుసుకున్నారు. వరద మిగిల్చిన కన్నీటి వ్యథను గ్రామస్తులు కలెక్టర్‌కు వివరించారు. గతంలో జరిగిన పొరపాట్లు ఈసారి జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అక్కడ వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యుడు ప్రణీత్‌కుమార్‌తో మాట్లాడారు. వ్యాధుల వివరాలను తెలుసుకున్నారు. జంపన్నవాగుపై బ్రిడ్జి కొట్టుకుపోవడంతో ఈ వర్షాకాలం తాము ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయంటూ వివరించారు. ప్రస్తుతం జంపన్నవాగుపై కొట్టుకుపోయిన బ్రిడ్జి వద్ద తాత్కాలికంగా పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు కలెక్టర్ వివరించారు. వాగు వద్ద చేపడుతున్న పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్లు సృజన్‌కుమార్, జగదీశ్వర్, ఎంపీడీవోలు జవహర్ రెడ్డి, రాజ్యలక్ష్మి, ఎంపీవో కుమార్, కార్యదర్శి వాసం సతీశ్‌కుమార్ ఉన్నారు.

గోవిందరావుపేట : ముంపు బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

అధికారులు ప్రజల మన్ననలు పొందాలి

ములుగురూరల్ : ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకుంటారని, ఆ నమ్మకాన్ని కోల్పోకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ దివాకర అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో అన్ని శాఖల అధికారులతో పరిచయ కార్యక్రమంతో పాటు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్‌గా తాను 24గంటల పాటు అందుబాటులో ఉంటానని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి ఎప్పుడైనా తీసుకురావచ్చన్నారు. అధికారులు ఈ ఆఫీస్‌ను ఉపయోగించాలని, ఈ ఆఫీస్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్‌వో అప్పయ్య, డీఈవో పాణిని, డీపీవో విజయచంద్ర, సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డీడబ్ల్యూవో స్వర్ణలత, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రవి, మైనార్టీ అధికారి ప్రేమలత, ఎన్‌పీడీసీఎల్ డీఈ నాగేశ్వర్ రావు, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్, డీసీవో సర్దార్‌సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

డీఈవోకు ఫిర్యాదు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

డీఈవోకు ఎస్ఎఫ్ఐ నాయకుల ఫిర్యాదు

భూపాలపల్లి రూరల్, జూన్ 18: జిల్లా కేంద్రంలోని సెయింట్ పీటర్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు డీఈవో ఎన్ రాంకుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు ఆడుకోవడానికి స్కూల్‌కు కనీసం గ్రౌండ్ లేదని, లైసెన్స్ లేని డ్రైవర్లతో స్కూల్ వ్యాన్లను నడుపుతున్నారని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యూనిఫాం, బుక్స్ అమ్ముతున్నారని ఆరోపించారు. వెంటనే స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డీఈవోను కోరారు. కార్యక్రమంలో నాయకులు తరుణ్, ఈశ్వర్, సాగర్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ టెండర్ల ఆహ్వానం

కాటారం, జూన్ 18 : మండలంలోని దామెరకుంట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో శానిటేషన్ కాంట్రాక్ట్ సర్వీసెస్ కోసం టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు డీపీవో భిక్షపతి, గురుకులం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రజిత మంగళవారం ప్రకటనలో తెలిపారు. టెండర్ ఫారాలు గురుకులంలో ఈనెల 24న మధ్యాహ్నం 2 గంటల వరకు ఇవ్వనున్నట్లు చెప్పారు. పూర్తి చేసిన టెండర్ ఫారాలను 3 గంటలలోపు సమర్పించాలని సూచించారు. సీల్డ్ టెండర్లను 25న చిట్యాల గురుకులంలో తెరుస్తామని, ఆసక్తి, అర్హత ఉన్న వారు టెండర్ ప్రక్రియలో పాల్గొనవచ్చన్నారు.

ఆలయ భూములను సర్వే చేస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

ఆలయ భూములు కబ్జా చేస్తే చర్యలు

■ తహసీల్దార్ రమాదేవి ■ హద్దుల పరిశీలన

మహదేవపూర్, జూన్ 18 : ఆలయ భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ రమాదేవి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని మందరగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ భూములను కోటంచ ఆలయ ఈవో మహేశ్, సర్వేయర్‌తో కలిసి సర్వే చేశారు. ఆలయ భూముల విస్తీర్ణం, హద్దులను పరిశీలించారు. దేవుడి పేర ఉన్న భూములు సురక్షితంగా ఉన్నాయని, ఆలయ పూజారి పేరుపై ఉన్న ఎకరం 25 గుంటల భూమిపై కొంత వివాదం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ డి అనిల్, సర్వేయర్ అనీల్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బీ శ్రీనివాస్, ఆలయ పూజారి తిరునగరి నవీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేజింగ్ కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేయాలి

భూమి పుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్

వెంకటాపురం (నూగూరు), జూన్ 18 : ఏజెన్సీలోని ఇసుక సొసైటీల్లో రేజింగ్ కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ భూమి పుత్ర ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రాంచందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సంఘం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో వనరులపై ఆదివాసీలకు హక్కులు ఉన్నప్పటికీ అవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునేశ్వర్‌రావు, నవీన్, నర్సింహులు పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, జూన్ 18: ఉత్తర తెలంగాణ జిల్లాలోని అంధ విద్యార్థుల కోసం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బీ నర్మద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 7వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియం, 1 నుంచి 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో బోధన ఉంటుందన్నారు. ఉచిత విద్య, భోజన వసతి కల్పిస్తామని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తో రూపొందించిన కంప్యూటర్ క్లాసులు, వివిధ కళల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో చేరేందుకు 6 నుంచి 14 ఏండ్ల మధ్య వయస్సు ఉండి, జిల్లా మెడికల్ బోర్డు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ ఉన్న బాలబాలికలు అర్హులన్నారు. వివరాలకు 9494317315, 97011 90124, 7396206959, 9440338424 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న వరంగల్-2 డిపో మేనేజర్ సురేశ్

నర్సింహసాగర్‌కు బస్సు సర్వీస్

మంగపేట, జూన్ 18 : మండలంలోని మారుమూల గ్రామం నర్సింహసాగర్‌కు ఆర్టీసీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ ఊరుకు బస్సు కావాలని అడిగిన వెంటనే స్పందించి ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసిన మంత్రి సీతక్కకు వారు కృతజ్ఞలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్-2డిపో మేనేజర్ సురేశ్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని, ఈ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటినేని హరికృష్ణ, గాదె శ్రావణ్‌కుమార్, మురుకుట్ల నరేందర్, కాటబోయిన నర్సింహారావు, లోకు సత్యం, గూడూరు రామ్మూర్తి, అన్నాల వెంకన్న, శేషగిరి, నర్సింహారావు, రవి, రాములు, దోమల నరేందర్, కుంట శంకర్, బండారి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి ప్రభాకర్, మూతినేని నర్సింహారావు, శ్రీకాంత్, సతీశ్, రాజు, గణేశ్ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

కాటారం, జూన్ 18 : రైతు నేస్తంలో భాగంగా కాటారం రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్షాకాలం పంటలు, విత్తనాల ఎంపిక, యాజమాన్య పద్ధతులపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు దృశ్యమాలిక ద్వారా వివరించారు. పత్తి సాగులో విత్తనాల ఎంపిక, సాగు విధానాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. దీర్ఘ, స్వల్పకాలిక రకాల వరి విత్తనాలు నార్లు పోసుకునే సమయాన్ని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈవోలు రాజన్న, శరత్, దీపక్, రైతులు పాల్గొన్నారు.

గూడేల్లో వైద్య శిబిరాలు

గోవిందరావుపేట, జూన్18 : మండలంలోని పలు గొత్తికోయగూడేల్లో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, మండల వైద్యాధికారి చంద్రకాంత్ ఆదేశాల మేరకు ఈ శిబిరాలను ఏర్పాటు చేశారు. గొత్తికోయలకు వైద్య పరీక్షలు చేశారు. కన్నాయిగూడెం, మచ్చాపూర్ గ్రామ శివారులోని గొత్తికోయలకు మలేరియా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ భూపాల్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు జంపయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు సరోజన, వనిత, సమత, స్వరూప, భారతి, మంజుల, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర చెరువు బాధిత రైతులను ఆదుకోవాలి

మహదేవపూర్, జూన్ 18 : చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని ఎర్ర చెరువు బాధిత రైతులను ఆదుకోవాలని డిప్యూటీ తహసీల్దార్‌కు రైతులు మొర పెట్టుకున్నారు. మంగళవారం తహసీల్ కార్యాలయానికి బాధిత రైతులు చేరుకొని డీటీ కృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. ఎన్నో ఏండ్లుగా భూములను సాగుచేసుకుంటూ జీవిస్తున్న తమకు ఎర్ర చెరువు విస్తీర్ణం పెంపుతో సుమారు 50 ఎకరాల సాగు భూమిని కోల్పోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు. కార్యక్రమంలో మహిళా రైతులు చిలుముల రాజక్క, చిలుముల సమ్మక్క, లక్ష్మి, పోచక్క, సమ్మక్క, విజయ, జనగాం సమ్మయ్య, రాజేశం, శ్రీనివాస్, రామచంద్రం, ఖధీర్ పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ వద్ద గోడును వెళ్లబోసుకుంటున్న బాధిత రైతులు

విద్యారంగాన్ని బలోపేతం చేయడమే ధ్యేయం

- ఎమ్మెల్యే సత్యనారాయణరావు
- కేజీబీవీలో అదనపు తరగతి గదుల ప్రారంభం

చిట్యాల, జూన్ 18 : విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రూ.1.35 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ సుమలత అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలన్నీ సొంత భవనాల్లో కొనసాగాలనే సంకల్పంతో సీఎం ఆ దిశగా కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు కూడా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించారు. పాఠశాలకు ఓపెన్ డ్రైనేజ్, ప్లే గ్రౌండ్ కావాలని స్పెషల్ ఆఫీసర్ ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం నవాబుపేటలో రేణుకా ఎల్లమ్మ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మొయినుద్దీన్, ఎంఈవో రఘుపతి, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ భద్రయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రాజ మహ్మద్, ఎంపీటీసీలు కట్కూరి పద్మ, దబ్బెట అనిల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

జెండా ఊపి డ్రైవింగ్ పరీక్షలను ప్రారంభిస్తున్న జీఎం

ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ పరీక్షలు ప్రారంభం

భూపాలపల్లి రూరల్, జూన్ 18 : కమిటీ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ స్టేడియంలో ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ ప్రొఫెషనల్ టెస్ట్‌ను జీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీ వ్యాప్తంగా పరీక్షలకు 1,662 దరఖాస్తులు రాగా, అందులో భూపాలపల్లి ఏరియా నుంచి 171 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారికి 18, 19వ తేదీల్లో టెస్టులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి జూన్ 30న సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కొత్తగూడెంలో రాత పరీక్ష ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కవీంద్ర, ఏజీఎం జ్యోతి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, డీజీఎం రాజగోపాల్, రాజు, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణకు సన్మానం

రేగొండ, జూన్ 18 : రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న దేశిని లక్ష్మీనారాయణను హనుమకొండలోని సీఆర్‌పీఎఫ్ 54వ బెటాలియన్‌లో మంగళవారం కమాండెంట్ మోహన్ ఆధ్వర్యంలో సన్మానించారు. మండలంలోని రంగయ్యపల్లికి చెందిన లక్ష్మీనారాయణ తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి రక్తదాన శిబిరాలు నిర్వహించి, రెడ్‌క్రాస్‌కు రక్తాన్ని అందించినందుకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ రాష్ట్ర ఉత్తమ ప్రజా చైతన్య సేవా అవార్డు అందించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మోహన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న లక్ష్మీనారాయణను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్లు కే సుమ, తులసి, దుర్గామాత ఆలయ కమిటీ ప్రతినిధులు లలిత్ అగర్వాల్, హిమ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

రేగొండ, జూన్ 18 : కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం మంగళవారం వైభవంగా జరిగాయి. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు, యజ్ఞాలు చేశారు.

'భిక్షపతికి నామినేటెడ్ పోస్టు ఇవ్వాలి'

ములుగు రూరల్, జూన్ 18 : ప్రత్యేక తెలంగాణ, ములుగు జిల్లా ఉద్యమకారుడు ముంజాల భిక్షపతిగౌడ్‌కు నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేసినట్లు జిల్లా సాధన సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బొట్ల ప్రశాంత్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రమేశ్, సాంబయ్య, రవి, దినేశ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

వినియోగంలోకి రైతు సేవా సహకార సంఘ భవనం

మంగపేట, జూన్ 18 : మంగపేటలో రూ.1.29 కోట్లతో నిర్మించిన రైతు సేవా సహకార సంఘం నూతన కార్యాలయం వినియోగంలోకి రానున్నది. సంఘానికి ఆదాయం సమకూరేలా షాపింగ్ కాంప్లెక్స్, కార్యాలయ నిర్వహణకు రైతుల సౌకర్యార్థం భారీ భవనాన్ని నిర్మించారు. భవనాన్ని మంగళవారం మంత్రి సీతక్క చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే ఏటూరునాగారం మండలంలో పలు కార్యక్రమాలు, అధికారిక సమావేశం తదితర కారణాల వల్ల మంత్రి మంగపేటకు రావడం వీలు కాలేదు.

నిర్మాణం పూర్తయిన సహకార సంఘం షాపింగ్ కాంప్లెక్స్ భవనం

భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలి

వెంకటాపురం (నూగూరు), జూన్ 18 : కుమ్రం భీం కాలనీ ఆదివాసీల సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని గోడ్వానా సంక్షేమ పరిషత్ (జీఎస్‌పీ) ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా బెస్తగూడెం గ్రామంలో భూమిని సాగుచేసుకుంటున్నామని, హక్కుపత్రాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో నాయకులు పూనెం సాయిదొర, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

పోలీసుల విచారణకు భయపడి బలవన్మరణం ?

కన్నాయిగూడెం, జూన్ 18 : మండలంలోని మల్కాపల్లి గొత్తికోయగూడేనికి చెందిన పద్దెం లక్ష్మయ్య (32) పురుగుల మందు తాగి సోమవారం రాత్రి మృతి చెందాడు. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. ఇటీవల బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని లక్ష్మయ్య, జనగం సమ్మయ్య దగ్గర మల్కాపల్లికి చెందిన మడకం జోగయ్య, మడకం బండయ్య, మడవి చుక్కయ్య, పద్దెం లక్ష్మయ్య కొంత నగదు తీసుకొని నాలుగెకరాల భూమిలో ఉన్న చెట్లను నరికేశారు. దీంతో ఫారెస్ట్ అధికారులు వీరిపై ఫిర్యాదు చేయడంతో పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారించారు. గ్రామంలో అందరూ విత్తు పండుగ చేసుకుంటుండగా లక్ష్మయ్య ఇంట్లో పురుగుల మందు తాగాడు. గ్రామస్తులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో వచ్చిన సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. కాగా, గ్రామస్తులు మాత్రం మరోలా చెప్తున్నారు. రెండు రోజుల క్రితం పోలీసులు చితకబాది వదిలేసి, సోమవారం మళ్లీ రావాలని చెప్పడంతో భయపడి పురుగుల మందు తాగినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడి భార్య తన నలుగురు పిల్లలను తీసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని తన తల్లిగారింటికి వెళ్లింది. భర్తను చివరి చూపు చూడకుండానే అంత్యక్రియలు చేసినట్లు తెలుస్తోంది. లక్ష్మయ్యకు భార్య లక్ష్మి, ఐదుగురు ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలు ఉన్నారు.

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

ములుగు రూరల్, జూన్ 18 : కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులు,వృద్ధులు, వితంతువులకు ఇచ్చిన హామీలు ఆరు నెలలైనా నెరవేర్చడంలేదన్నారు. మంద కృష్ణమాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు, నాయకులు ఇరు గు పైడి, లావణ్య, నెమలి నర్సయ్య, కే సాంబయ్య, నవీన్, భద్ర య్య, మోహన్‌రావు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ములుగురూరల్, జూన్ 18 : పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల బాలికను కిడ్నాప్ చేసి లైంగికదాడి చేసి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు భూక్యా జంపన్న మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్టాలకు పదును పెట్టాలన్నారు. నిందితుడికి ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.